మెడల్స్ అందుకుంటున్న విద్యార్థులు

'రాష్ట్రస్థాయి కరాటే'లో కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 18: హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో మండలంలోని నమిలిగొండ కేజీబీవీ విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపి గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించినట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డీ రేణుక తెలిపారు. కరాటే, కుంగ్‌ఫూ పోటీల్లో 6నుంచి 9వ తరగతి విద్యార్థులు 23 మంది పాల్గొన్నారని, ఏడుగురు గోల్డ్‌మెడల్, నలుగురు సిల్వర్ మెడల్స్, 9 మంది బ్రాంజ్ మెడల్స్ పొంది ఓవరాల్ ఛాంపియన్ షిప్ సైతం కైవసం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కరాటే రాష్ట్ర అధ్యక్షుడు మల్లి కార్జున్‌గౌడ్, చైర్మన్ సత్యశంకర్, సెల్ఫ్ డిఫెన్స్ చైర్మన్ లక్ష్మి చేతులమీదుగా విద్యార్థులు మెడల్స్ తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రత్యేకాధికారి అభినందించారు. కార్యక్రమంలో కేజీబీవీ పీఈటీ కొమురమ్మ, కరాటే మాస్టర్లు పెసరు సారయ్య, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ ఈరమ్మను సన్మానిస్తున్న నాయకులు

పంచాయతీ పాలకవర్గానికి ఆత్మీయ వీడ్కోలు

లింగాలఘన్‌పూర్, ఫిబ్రవరి 18: మండలంలోని కళ్లెం గ్రామ పంచాయతీ మాజీ పాలకవర్గానికి గ్రామస్తులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఆదివారం మాజీ సర్పంచ్ తిప్పారపు ఈరమ్మ, ఉప సర్పంచ్ శివరాత్రి మల్లేశం, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ తాటిపాముల లావణ్యారమేశ్, గ్రామస్తులు మబ్బు సత్యనారాయణ, ఏలే శ్రీను మాట్లాడారు. సర్పంచ్‌గా ఈరమ్మ గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారని, గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నారని తెలిపారు. కరోనా సమయంలో సొంత ఖర్చులతో ఉచితంగా పండ్లు, కూరగాయలు, నిత్యావసర సరకులు అందించి ఆదుకున్నారన్నారు. తనదైన శైలిలో ఆటలు, ముగ్గులు, వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రోత్సాహం అందించారని గుర్తు చేశారు. గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా ప్రజలకు మందులు అందించడంలో ముందున్నారని, సర్పంచ్ గౌరవ వేతనాన్ని ప్రజలకే వెచ్చించారని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మబ్బు మల్లేశం, తిప్పారపు శ్రీను, చంద్రయ్య, నర్సయ్య, ప్రసాద్, రాజు, వెంకటేశ్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎంపికైన కానిస్టేబుళ్లకు సన్మానం

కానిస్టేబుళ్లను సన్మానిస్తున్న సునీతారాజుగౌడ్, స్వామి

బచ్చన్నపేట, ఫిబ్రవరి 18: మండలంలోని కట్కూర్ గ్రామానికి చెందిన మర్రి కింది రమేశ్, గుడిసెల రవి, బండ బాల రాజు కానిస్టేబుళ్లుగా ఎంపిక కాగా వారిని మాజీ సర్పంచ్ ముశిని సునీతారాజుగౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. శాలువాలు కప్పి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువత పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. యువత సన్మార్గంలో నడిచినప్పుడే గ్రామం, మండలం, జిల్లా, రాష్ట్రం, దేశం బాగుపడుతుందన్నారు. ఉత్తమ ప్రతిభ చూపి మరిన్ని ఉద్యోగాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వీఎస్సార్ నగర్ మాజీ సర్పంచ్ కోనేటి స్వామి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కెంగర్ల రవి, ముశిని భాను, పబ్బాల రాజు, ఎనుగుల ప్రశాంత్, తమ్మడి రజినీకాంత్, జిట్ట శ్రీకాంత్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

REAL ESTATE

PLOT FOR SALE

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు 2 వేలకు 1గజం భూమి, యాదగిరిగుట్ట దగ్గర @ ఆలేరు, జీడికల్లు రామాలయ, ప్రసిద్ధ శివాలయం దగ్గర్లో, స్పాట్ రిజి. 100% వాస్తు. Cont: 9030769178.
NTW-323015

★ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్‌లో KTK-8 ఇంక్లైన్ రోడ్డుకు 450 చ.గ.ల కమర్షియల్ ప్లాట్ అమ్మబడును. ఆసక్తి గల వారు సంప్ర. సెల్ నెం. 7815846353.
NTW-321425

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

ఆహ్లాదకర వాతావరణంలో అడవి తల్లుల జాతర

- తాటికొండ మల్లన్నగండి రిజర్వాయర్ వద్ద సమ్మక్క జాతరకు ఏర్పాట్లు
- 20ఏళ్లుగా పోటెత్తుతున్న భక్తులు

తాటికొండ మల్లన్నగండి వద్ద జాతరకు ఏర్పాట్లు చేస్తున్న సిబ్బంది

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 18: రెండేళ్లకోసారి జరిగే సమ్మక్క-సారలమ్మ జాతర మండలంలోని తాటికొండ మల్లన్నగండి రిజర్వాయర్ వద్ద ఆహ్లాదకర వాతావరణంలో కనుల పండువగా జరుగుతుంది. స్టేషన్ ఘన్‌పూర్ జాతీయ రహదారి నుంచి కొత్తపల్లి, తాటికొండ, జిట్టగూడం గ్రామాల మీదుగా సుమారు 15 కిలోమీటర్ల దూరంలో మల్లన్నగండి రిజర్వాయర్ వద్ద 20 ఏళ్ల నుంచి ఇక్కడ తాటికొండ గ్రామ పంచాయతీ పరిధిలో సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు తాటికొండ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జాతరను జరుపగా, ఈ సారి చైర్మన్‌ను ఎన్నుకొని ఆయన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్రతి జాతరకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఇక్కడి పరిసరాలు పచ్చని పంట పొలాలు, రెండు గుట్టల మధ్య వన దేవతలు, నిండుగా నీటితో మల్లన్నగండి రిజర్వాయర్ ఉండడంతో ఎంతో ఆహ్లాదకర వాతావరణం ఉంటుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జాతరకు రావడానికి బీటీ రోడ్డు ఉండడంతో ప్రయాణం సౌకర్యంగా ఉంటుంది. మల్లన్నగండి రిజర్వాయర్‌ను తిలకిస్తూ భక్తులు పులకించిపోతారు.

భక్తులు స్నానాలు ఆచరించే మల్లన్నగండి రిజర్వాయర్

రెండు లక్షలలోపు భక్తులు వస్తారు

తాటికొండ సమ్మక్క-సారలమ్మ జాతర ఈ ఏడాది చైర్మన్ ఆధ్వర్యంలో జరుగనున్నది. గతంలో సుమారు లక్ష వరకు భక్తులు వచ్చారు. ఈసారి సుమారు రెండు లక్షల వరకు భక్తులు వస్తారని అనుకుంటున్నాను. భక్తుల సౌకర్యార్థం రూ.40 లక్షలతో సౌకర్యాలు కల్పించాం. అమ్మవారి దీవెనలు, పచ్చని పంట పొలాల మధ్య, ఆహ్లాదకర వాతావరణంలో జాతర జరుగుతుంది. స్టేషన్ ఘన్‌పూర్ మండలంతో పాటు చిల్పూరు, జఫర్‌గఢ్, నర్మెట మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులను చెల్లించుకుంటారు.

- కోరుకొప్పుల మహేందర్‌గౌడ్, చైర్మన్, తాటికొండ జాతర

నేడు 'కల్యాణలక్ష్మి' చెక్కుల పంపిణీ

హాజరుకానున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బచ్చన్నపేట, ఫిబ్రవరి 18: మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్‌లో ఈ నెల 19న కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ విశాలాక్షి తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ.. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 172 మంది లబ్ధిదారులకు సోమవారం ఉదయం 11 గంటలకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేస్తారని, జాబితాలో పేర్లు ఉన్న వారందరూ సమావేశానికి రావాలన్నారు. కార్యక్రమానికి ఎంపీటీసీలు, పీఏసీఎస్ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు హాజరు కావాలని కోరారు.

సమ్మయ్యను సన్మానిస్తున్న యాదగిరి

గడ్డం సమ్మయ్యకు సన్మానం

దేవరుప్పుల, ఫిబ్రవరి 18: జానపద చిందు యక్షగాన కళాకారుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్యను స్వగ్రామంలో ఆదివారం సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి బృందం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంతరించిపోతున్న కళలను పోషించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. కార్యక్రమంలో సమ్మయ్య కుటుంబ సభ్యులు శ్రీరంజని, కామాక్షి, అసిస్టెంట్ ప్రొఫెసర్ చీటూరు నర్సింహులు, జక్కు వంశీకృష్ణ, మొటికె చంద్రశేఖర్, రాజ్‌కుమార్, దయ్యాల శ్రీనివాస్ ఉన్నారు.

బెల్ట్‌షాప్‌పై పోలీసుల దాడి

స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లను చూపుతున్న ఎస్సై శ్వేత

తరిగొప్పుల, ఫిబ్రవరి 18: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్టుషాపుపై శనివారం రాత్రి పోలీసులు దాడి చేశారని ఎస్సై అయ్యల శ్వేత తెలిపారు. మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన ఎరుమల్ల కోటిలింగం అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారనే సమాచారంతో దాడులు చేశారు. సుమారు రూ. 8,590 విలువైన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

తప్పుడు పోస్టులు పెడితే సహించేది లేదు : ఎస్సై

సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై శ్వేత హెచ్చరించారు. వ్యక్తిగత విమర్శలకు పాల్పడితే ఎంతటి వారైనా తప్పించుకోలేరన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా యూట్యూబ్, ట్విట్టర్, ఫేస్‌బుక్, వాట్సాప్ గ్రూపుల్లో తప్పుడు పోస్టులు పెట్టినా తగు చర్యలు తీసుకుంటామన్నారు.

స్టేషన్ ఘన్‌పూర్: బస్ సర్వీస్‌ను ప్రారంభిస్తున్న డీఎం జ్యోత్స్న

రఘునాథపల్లి : డీఎంకు వినతిపత్రం అందిస్తున్న శివకుమార్

మేడారం జాతరకు బస్ సర్వీస్

స్టేషన్‌ఘన్‌పూర్‌లో ప్రారంభించిన డీఎం జ్యోత్స్న

స్టేషన్ ఘన్‌పూర్. ఫిబ్రవరి: మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు భక్తుల సౌకర్యార్థం స్టేషన్‌ఘన్‌పూర్‌లో జనగామ ఆర్టీసీ డిపో మేనేజర్ జ్యోత్స్న బస్ సర్వీస్‌ను ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సోమవారం నుంచి 50 బస్సులు స్టేషన్‌ఘన్‌పూర్ బస్టాండులో అందుబాటులో ఉంటాయన్నారు. చుట్టుపక్కల మండలాల భక్తులు ఇక్కడి నుంచే మేడారానికి వెళ్తుంటారని, గతంలో కూడా ఇక్కడి నుంచి 150 ట్రిప్పులను నడిపించినట్లు తెలిపారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ట్రిప్పులు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి మేడారం జాతరకు పెద్దలకు రూ.310, పిల్లలకు రూ.180 చార్జీలు వర్తిస్తాయన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ కంట్రోలర్ రఘువీర్, సురేందర్‌గౌడ్, టీబీఎస్ రెడ్డి, శ్రీనివాస్, సీ సందీప్, గుండు అశోక్, ప్రియాంక, సునీత పాల్గొన్నారు.

మేడారం బస్ పాయింట్ ఏర్పాటు చేయాలి

రఘునాథపల్లి: మేడారం జాతరకు వెళ్లేందుకు మండల కేంద్రంలోని రఘునాథపల్లిలో బస్ పాయింట్ ఏర్పాటు చేయాలని గ్రామ మాజీ సర్పంచ్ పోకల శివకుమార్ జనగామ డీఎం జ్యోత్స్నకు ఆదివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో రఘునాథపల్లిలో బస్సులు నిలిపేవారని, మండలం చాలా పెద్దది అయినందున ఆయా గ్రామాల నుంచి జనగామకు వెళ్లి బస్సులు ఎక్కాలంటే భక్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో ఆలోచన చేసి ఆర్టీసీ అధికారులు స్పందించి మేడారం పాయింట్ ఏర్పాటు చేయాలని కోరారు. సొంత ఖర్చులతో ప్రయాణికుల కోసం వసతి, తాగునీటి సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు దుబ్బాక నాగేశ్, మాజీ ఉపసర్పంచ్ యాదవ్, నాయకులు పోరెడ్డి రాఘవరెడ్డి, శాతవాసి రాములు, పల్లపు మురళి, యాకయ్య పాల్గొన్నారు.

20న 'చలో హైదరాబాద్'

కొడకండ్ల, ఫిబ్రవరి 18: ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డీ వాసుదేవశర్మ ఆధ్వర్యంలో ఈనెల 20న మంగళవారం మధ్యాహ్నం నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి రాష్ట్రంలోని ప్రతి అర్చకుడు హాజరై జయప్రదం చేయాలని అర్చక సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పీ నాగ దక్షిణమూర్తి కోరారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సభను విజయవంతం చేయాలని కోరారు.

సోమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

పాలకుర్తి, ఫిబ్రవరి 18: స్వయంభూ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి క్షీరగిరి క్షేత్రంలో ఆదివారం భక్తులు పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకొని పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. ఆలయంలోని ఆంజనేయస్వామి సుబ్రహ్మణ్యస్వామి, చండికా అమ్మవారికి పూజలు చేశారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.



జీపీ సిబ్బందిని సన్మానిస్తున్న యాజమాన్యం

జీపీ సిబ్బందికి సన్మానం

జనగామ రూరల్, ఫిబ్రవరి 18: మండలంలోని వడ్లకొండ గ్రామ పంచాయతీలో ఆదివారం జీపీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. జీపీ కార్యదర్శి మనోహర్, మాజీ సర్పంచ్ బొల్లం శారద నేతృత్వంలో సత్కరించారు. అదేవిధంగా జీపీలో ఉప్పలమ్మ వేడుకలు జరిపారు. అనంతరం మాట్లాడుతూ.. జీపీ సిబ్బంది గ్రామానికి అందించిన సేవలను అభినందించారు. కార్యక్రమంలో కారోబార్ సిద్ధులు, మాజీ వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

పరశురాములు కుటుంబానికి అండగా ఉంటాం

ఎస్ఎస్‌సీ మిలీనియం బ్యాచ్ అధ్యక్షుడు వెంకటేశ్



బాండు పత్రాలు అందిస్తున్న విద్యార్థులు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 18 : బసిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్‌గా పని చేసిన బాలగోని పరశురాములు ఆరు నెలల క్రితం మృతి చెందాడు. అతడి కుటుంబానికి అండగా ఉంటామని పదో తరగతి మిత్రులు, ఎస్ఎస్‌సీ మిలీనియం బ్యాచ్ అధ్యక్షుడు మడూరి వెంకటేశ్ అన్నారు. ఆదివారం పరశురాములు కుమార్తె పవిత్రకు రూ.50వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండ్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిలీనియం బ్యాచ్ ఆధ్వర్యంలో శాశ్వత సహాయనిధి సేకరిస్తున్నామని, అందులో నుంచి ఈ మొత్తాన్ని ఆ కుటుంబానికి అందించామన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నీల కుమారస్వామి, కోశాధికారి బొమ్మెన శ్రీనివాస్, బ్యాంకు వ్యవహారాల ఇన్‌చార్జి వేముల గణేశ్, ఉపాధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, కార్యదర్శులు కుడికాల సతీశ్, బుర్ర శ్రీనివాస్, రావుల ఉపేందర్, బొమ్మెన ప్రసాద్ పాల్గొన్నారు.

జీజేహెచ్‌పీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

కొడకండ్ల, ఫిబ్రవరి 18: మండల కేంద్రంలోని కంఠమహేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం గౌడ జన హక్కుల పోరాట సమితి(జీజేహెచ్‌పీఎస్) క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్మెట శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు దండెంపల్లి సోమయ్య గౌడ్, దేశగాని శ్రీశైలం గౌడ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నేడు శివాజీ విగ్రహావిష్కరణ

దేవరుప్పుల, ఫిబ్రవరి 18: కడవెండి గ్రామ పంచాయతీ కూడలిలో ఆరెకుల సంక్షేమ సంఘం నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ సోమవారం నిర్వహించనున్నట్లు విగ్రహ ప్రతిష్ఠ నిర్వాహకులు ఆదివారం తెలిపారు. కార్యక్రమానికి ఆరెకుల రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతారని, శివాజీ అభిమానులు, కులస్తులు, అన్ని గ్రామాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నగదు అందిస్తున్న ఉపాధ్యాయులు

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

పాలకుర్తి, ఫిబ్రవరి 18 : మండలంలో వల్మిడి గ్రామానికి చెందిన రామరాజు యాదగిరి ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేస్తూ ఇటీవల హనుమకొండలో జరిగిన ప్రమాదంలో మృతిచెందాడు. ఆదివారం గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు, మిత్రులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ.50వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో జక్కుల రవీందర్, వీరమల్ల బాబయ్య, పోతుగంటి నర్సయ్య, దోకూరు రాములు, దోకూరు సైదులు, వీరమల్ల రంజిత్, తండా మల్లయ్య, కాసర్ల యాదగిరి, నీరటి వేణు, కొండా గణేశ్, కూటికంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆలయంలో బారులుతీరిన భక్తులు

రామప్పలో సండే సందడి

వెంకటాపూర్, ఫిబ్రవరి 18 : మండలంలోని రామప్ప దేవాలయం ఆదివారం సందడిగా మారింది. వివిధ రాష్ట్రాల నుంచి 20 వేల మంది పర్యాటకులు, విద్యార్థులు, మేడారం భక్తులు, నెదర్లాండ్ దేశస్తులు అన్యా, విల్టన్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పూజారులు హరీశ్ శర్మ, ఉమాశంకర్ తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం రామప్ప సరస్సుకు చేరుకోని బోటింగ్ చేశారు. కాగా, బుధవారం నుంచి ప్రారంభమయ్యే మేడారం జాతర సందర్భంగా తిరుగు ప్రయాణంలో రామప్పను సందర్శించే భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో క్యూలైన్లను, పార్కింగ్ స్థలంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో లైటింగ్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

ఆర్టీసీ సేవలను సక్రమంగా వినియోగించుకోవాలి

బస్టాండ్‌లో మేడారం క్యాంప్ సేవలను ప్రారంభించిన డీఎస్పీ సురేశ్

మేడారం ప్రత్యేక క్యాంప్‌ను ప్రారంభిస్తున్న డీఎస్పీ సురేశ్, డీఎం విశ్వనాథ్

తొర్రూరు, ఫిబ్రవరి 18 : మేడారం జాతరకు వెళ్లే భక్తులు ఆర్టీసీ సేవలను సక్రమంగా వినియోగించుకోవాలని తొర్రూరు డీఎస్పీ వీ సురేశ్ సూచించారు. మేడారం భక్తుల కోసం తొర్రూరు బస్ డిపో ద్వారా అందిస్తున్న సేవలను ఆదివారం తొర్రూరు బస్టాండ్‌లో ఆయన డిపో మేనేజర్ బీ విశ్వనాథ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. మహాలక్ష్మీ పథకాన్ని మేడారం భక్తులకు వర్తింపజేస్తున్నందున మహిళా భక్తుల సంఖ్య గణనీయమంగా పెరిగే అవకాశముందన్నారు. జాతరకు వెళ్లే మహిళలు విలువైన బంగారు ఆభరణాలు, పెద్ద మొత్తంలో డబ్బులు వెంట తీసుకెళ్లొద్దని సూచించారు. ఇండ్లలో కూడా బంగారు నగలు, డబ్బులను జాగ్రత్త భద్రపర్చుకోవాలన్నారు. చిన్న పిల్లల విషయంలో కుటుంబ సభ్యులు నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. బస్టాండ్‌లో పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేస్తామని, సీసీ టీవీల నిరంతర నిఘా ఉంటుందన్నారు. డిపో మేనేజర్ విశ్వనాథ్ మాట్లాడుతూ.. తొర్రూరు బస్ డిపో పరిధిలోని తొర్రూరు బస్టాండ్ నుంచి 156, వర్ధన్నపేట బస్టాండ్ నుంచి 30.., మొత్తం 186 ప్రత్యేక బస్సులను మేడారం వెళ్లే భక్తుల కోసం నడుపుతామన్నారు. బస్టాండ్‌లో భక్తులకు నీడతోపాటు తాగునీటి వసతి, వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో అల్పాహారం, భోజన సౌకర్యం కల్పించేలా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తొర్రూరు బస్టాండ్ నుంచి మేడారానికి రాకపోకలకు సంబంధించి పెద్దలకు రూ.350, పిల్లలకు రూ.190 టికెట్ ధరను చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రజితారెడ్డి, తిరుమల్‌రావు, వినయ్‌కుమార్‌తోపాటు మల్లికార్జున్ పాల్గొన్నారు.

నగదు అందిస్తున్న ఉపాధ్యాయులు

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

పాలకుర్తి, ఫిబ్రవరి 18 : మండలంలో వల్మిడి గ్రామానికి చెందిన రామరాజు యాదగిరి ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేస్తూ ఇటీవల హనుమకొండలో జరిగిన ప్రమాదంలో మృతిచెందాడు. ఆదివారం గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు, మిత్రులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ.50వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో జక్కుల రవీందర్, వీరమల్ల బాబయ్య, పోతుగంటి నర్సయ్య, దోకూరు రాములు, దోకూరు సైదులు, వీరమల్ల రంజిత్, తండా మల్లయ్య, కాసర్ల యాదగిరి, నీరటి వేణు, కొండా గణేశ్, కూటికంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిట్‌లో ముగిసిన ఇంటర్ అథ్లెటిక్స్, ఖోఖో పోటీలు

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 18: వరంగల్ నిట్ స్టేడియంలో ఇంటర్ నిట్ అథ్లెటిక్స్, ఖోఖో పోటీలు ఆదివారం ముగిశాయి. పురుషులు, మహిళల విభాగంలో వివిధ నిట్‌ల నుంచి 20 జట్లు పాల్గొన్నాయి. ముగింపు కార్యక్రమంలో నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, విద్యార్థి సంక్షేమ డీన్ ప్రొఫెసర్ డి.శ్రీనివాసాచార్య, ఎన్ఐటీ కాలికట్ అబ్జర్వర్ ధనేష్ అతిథులుగా హాజరయ్యారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఆర్.దయానిధి ముగింపు ప్రసంగం చేశారు. కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు సహకరించిన ఎన్ఐటీల అధికారులు, సాంకేతిక అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. వివిధ విభాగాల్లో గెలుపొందిన వారికి ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి బహుమతులు ప్రదానం చేశారు. కాగా, ఖోఖో పురుషుల విభాగంలో విజేతలుగా ఎన్ఐటీ కాలికట్, మహిళల విభాగంలో ఎన్ఐటీ వరంగల్, రన్నర్లుగా పురుషుల విభాగంలో ఎన్ఐటీ సూరత్కల్, మహిళల విభాగంలో ఎన్ఐటీ సిల్చార్, అథ్లెటిక్స్‌లో పురుషుల విభాగంలో విజేతలుగా ఎన్ఐటీ వరంగల్, మహిళల విభాగంలో విజేతలుగా ఎన్ఐటీ అలహాబాద్, ఎన్ఐటీ తిరుచ్చి అథ్లెటిక్స్‌లో అన్ని విభాగాల్లో అత్యధిక పాయింట్లు సాధించి ఓవరాల్ చాంపియన్‌గా నిలిచింది.

రైలుకింద పడి సీఆర్పీఎఫ్ జవాన్ ఆత్మహత్య

కాజీపేట, ఫిబ్రవరి 18: కాజీపేట రైల్వే జంక్షన్-హసన్‌పర్తి రోడ్డు రైల్వేస్టేషన్ల మధ్య సీఆర్పీఎఫ్ జవాన్ రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. కాజీపేట జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం అర్ధరాత్రి తర్వాత రైలుకింద పడి ఓ